

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 20 | అక్టోబర్ | 2025 | పేజీలు : 17

















# ప్రాచీన వైద్యంతో మెరుగైన జీవన విధానం అలవడుతుంది

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 19.మేజర్ న్యూస్: ప్రాచీన వైద్య పద్ధతుల ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని భూపాల పల్లిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని సుభాష్ కాలనీ సింగరేణి స్టేడియంలో ధన్వంతరి వైద్య నారాయణ జయంతి ఉత్సవాలు నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కురిమిళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ,నాయి బ్రాహ్మణుల కులానికి మూలపురుషుడు వైద్య నారాయణ అని,ఆయన చూపిన వైద్య మార్గదర్శకాలతో సమాజం ఆరోగ్యపరంగా ముందుకు సాగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజుకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు



హనుమకొండ టౌన్, అక్టోబర్ 19 ,మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు ఆదివారం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు నివాస క్యాంప్ కార్యాలయాన్ని విచ్చేసి తాము స్వయంగా తయారు చేసిన అందమైన దీపాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు అందజేస్తూ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు పిల్లల ఆత్మీయతకు మంత్ర ముగ్ధులై, వారికి దీపావళి సందర్భంగా టపాకాయలు పంపించనున్నట్లు ప్రకటించారు. పిల్లల సృజనాత్మకతను, ఉత్సాహాన్ని ప్రశంసించిన ఎమ్మెల్యే వారిని ప్రోత్సహించేలా ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో మల్లికాంబ మనో వికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీల తదితరులు పాల్గొన్నారు.



# దీపావళి....ఆనంద కేళి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్, దీపావళి అంటే చీకటిని పారదోలుతూ వెలుగులు విరజిమ్మే పండుగ. చెడు పై విజయానికి గుర్తు. చీకటి అజ్ఞానానికి , నిరాశకూ ప్రతీక. కాంతి అనందానికి సూచిక. అజ్ఞానమనే చీకటి నుంచి విజ్ఞానమనే వెలుగు లోకి పయనింప చేయడమే దీపావళి పండుగల ఉద్దేశం. ఈ పండుగను ఆనందంగా జరుపుకు నేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఇం టింటా దీపాల వెలుగులతో సందడి నెలకొంది. చిన్నా పెద్ద తేడా లేకుండా బాణా సంచా కాల్చేందుకు సిద్ధమయ్యారు. ఉద్యోగం, ఉపాధి కోసం పట్ట ణాలకు వలస వెళ్లిన వారు సైతం సొంతూళ్ల కు చేరుకున్నారు. పండుగ సామాగ్రి కొనుగోళ్ల తో మార్కెట్లు సందడిగా మారాయి. పూలు, అరటి చెట్లు, మట్టి ప్రమిదలు, పూజా సామాగ్రి , పటాకుల దుకాణాలు కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. వీటితో పాటు షాపింగ్ మాల్స్ లో కూడా సందడి నెలకొంది.

### వెలుగుల పండుగ...

బంగారం కొనుగోళ్లు, ధనలక్ష్మి దేవి పూజలు, నోమలు, వ్రతాలు , విద్యుత్ కాంతులతో అలంకరించిన గృహాలు, టపాసుల మోతల సమహారమే దీపావళి పండుగ. త్రయోదశి రోజు ప్రారంభమై నరక చతుర్ధశి , దీపావళి పేరుతో మూడు రోజుల పండుగ జరుపుకొంటారు. ముందుగా ధనత్ర యోదశి రోజు బంగారం కొనుగోలు చేసి వేడుకలు ప్రారంభిస్తారు. చతుర్ద శి రోజు నరకసుర దహనం చేయగా ధనలక్ష్మి దేవి పూజలు చేయ నున్నారు. వ్యాపార , గృహ సముదాయాల్లో పూజలు చేసిన అనంతరం టపాసులు కాలుస్తారు. దీపేన సాధ్యతే సర్వం అనే నానుడి ఉంది. దీపాలను వెలగించి దైవాలను ఆరాధించడం ద్వారా సమస్త దోషాలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. అమావాస్య తిథి లక్ష్మీదేవికి ప్రీతిపా



త్రం కావడం తో భక్తులు దీపాలు వెలిగించి అమ్మ వారికి అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేస్తారు.

### కిక్కిరిసిన మార్కెట్

దీపావళి వేడుకల్లో మట్టి ప్రమిదలకు ప్రత్యేక స్థానం ఉంది. ఇంటిని దీపాలతో అలంకరించడం అనవాయితి. ఈ క్రమంలో వివిధ రకాల అకృ తులలో తయారు చేసిన ప్రమిదలు మార్కెట్ లో లభిస్తున్నాయి. దీపావళి పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లోని మార్కెట్లు జనం తో కిక్కిరిసిపోయాయి. దీంతో పండుగ సామాగ్రిని ధరల మోత మో గుతోంది. వ్యాపారులు లక్ష్మిపూజలు చేసి దుకాణాలను విద్యుత్ కాంతు లతో అలంకరించనున్నారు. టపాసుల దుకాణాలు వెలిశాయి. ప్రత్యేకం గా తయారు చేసిన ప్రమీదలు విక్రయిస్తున్నారు. పండుగల నేపథ్యంలో మార్కెట్లు సందడి గా మారాయి.

# ములుగు జిల్లాలో 31 క్రాకర్స్ షాపులు

### షాపుల వద్ద నిబంధనలు పాటించాలి
### బాంబులు కాల్చే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలి
### ఫైర్ ఆఫీసర్ కుమారస్వామి

ములుగు టౌన్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ షాపుల్లో నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ కుమారస్వామి సూచించారు. ఆదివారం పలు షాపులను సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 31 బాంబుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోనే 14షాపులు ఉండగా ఏటూరునాగారంలో 6, గోవిందరావుపేట, వెంకటాపూర్, మంగపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో కలిపి 11షాపులు ఉన్నట్లు వెల్లడించారు. షాపుల వద్ద సేఫ్టీ పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా అధిక ధరలకు విక్రయించరాదని, బాంబుల దుకాణాల్లో ఇసుక బకెట్లు అందుబా టులో ఉంచుకోవాలన్నారు. బాలలను విక్రయ కేంద్రాల్లో నియమించరాదని ఆదేశించారు. ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు



వెంటనే వైద్యశాలకు తరలించాలని ప్రజలకు సూచించారు. చిన్నపిల్లలను నిత్యం తల్లిదండ్రులు పర్యవేక్షించాలని, బాంబులు పటాకులు కాల్చే సందర్భంలో పెద్దవారు తప్పనిసరిగా ఉండాలన్నారు. ముఖ్యంగా పర్యావరణ హితమైన పటాకులు, దీపాలను వినియోగించాలన్నారు. వ్యాపారులు అగ్నిమాపక నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యూ సాంగ్ పోస్టర్ ఆవిష్కరించిన సోదా రామకృష్ణ

పరకాల, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద చెర్రీ డ్యాన్స్ అఫీషియల్ షార్ట్ ఫిలిం వారి చిన్నగా చిన్నగా పాట పోస్టర్ ను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్





మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రఘుపతి, బొచ్చు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# వీలైతే లూటీ.. దొరికితే బుజ్జగింపులు




మల్హర్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో ఆది నుంచి అదే దోపిడీ అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్ కోసం వచ్చే వినియోగదారులను గమనించి లూటీ చేయడం.. దొరికితే అయ్యో పొరపాటు జరిగింది ఇంకోసారి ఇలా జరగదు అంటు బుకాయింపు, బుజ్జగింపులతో మభ్యపెడుతు గుట్టు చప్పుడు కాకుండా హెచ్ పి పెట్రోలు బంకు దోపిడీ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ బంక్ ప్రారంభం నుండి ఇలాగే కొనసాగితున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులు ఇంత పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేమి వల్ల ఈ తతంగం అంతా కొనసాగుతు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రశాంతి హెచ్ పి పెట్రోలు బంకులో ఆది నుంచి ఆగని దోపిడీ**

**అధికారుల పర్యవేక్షణ లేకే ఇష్టారాజ్యం**

**పైగా నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ డంబీకాలు**

**నిలువునా దోపిడీ చేస్తూ...సేవా అని చెప్పుకుంటున్న వైనం**

**పత్రికల్లో ప్రచురణకు జనం విశేష స్పందన**

**మాకు ఇలాగే జరిగిందని చెప్పుకుంటున్న వినియోగదారులు**

అధికారుల నిర్లక్ష్యమా.. లేక వారి కనుసన్నల్లోనే ఇది జరిగుతుందా అనేది మాత్రం తీసుకునే చర్యలతో రుజుకానున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. కాగా శనివారం తాడిచెర్ల గ్రామానికి చెందిన వినియోగదారుడు బంక్ సిబ్బంది చేసిన మోసాన్ని గమనించి గట్టిగా నిలదీయగా గన్ ట్యాపరింగ్ వ్యవహారం బట్ట బయలై పలు పత్రికల్లో ప్రచురణ కావాడంతో అనేక మంది వినియోగదారులు విశేషంగా స్పందించారు. తమకు ఇలాగే జరిగిందని సిబ్బందిని ప్రశ్నించగా బుజ్జగింపులతో సద్దుమనిగించి చేతులు దులుపుకున్నారని పలువురు తెలుపుతున్నారు. వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్న సంఘటన విషయం బయటకు రావడంతో బంకు యజమాని ఊరికి సేవా చేయాలనే దృక్పథంతో రూ కోటి రూపాయలతో బంక్ పెట్టాను. ఓ స్వచ్ఛంద సంస్థతో జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశా అని కొత్త పల్లవి ఎత్తుకోవడం కొసమెరుపు. ఏదేమైనా ఈ వ్యవహారం పై హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తిసుకోవాలని వినియోగదారులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

# గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి

### కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్

మంగపేట, అక్టోబర్ 19, సూర్య (మేజర్ న్యూస్):ఏజెన్సీలో రద్దు చేయబడిన గౌడ సొసైటీలను వెంటనే పునరుద్ధరించాలని చెరుపల్లి కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు బొంబోతుల సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చెరుపల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంఘం 68 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా, బొంబోతుల సత్యం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతీ గీత కార్మికునికి టు వీలర్ బైక్ లు, అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమిని ఇవ్వాలని అన్నారు. ఏజెన్సీ గీత సొసైటీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకొని ఏజెన్సీ గ్రామాల్లో రద్దు చేయబడిన సొసైటీలను పునరుద్ధరణ చేసి అన్ని



రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మికుల సంఘం నాయకులు గాజుల ఈశ్వరయ్య, గంట డేగరాజు, గంట చిట్టిబాబు, రామగాని నరేందర్, ఓరుగంటి ఏడుకొండలు, అనపర్తి సమ్మయ్య, శ్రీనివాస్, శేఖర్ , రాంబాబు, సతీష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**మార్కెట్ చైర్పర్సన్ జూకుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి**

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో స్పందన గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూతెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డి,నియోజకవర్గ అభివృద్ధి కోరికు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని తెలిపారు. రైతును రాజును చేయడంతో పాటు మహిళ సంఘాలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందాలని తెలిపారు.కొనుగోలు కేంద్రం నిర్వహకులు రైతులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు దళారులనఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసి ఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,ఘనపూర్, చిల్పూర్ మండలాధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గడ్డమీది సురేష్, నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, భేతి రత్నాకర్ రెడ్డి,వక్కల రాజు,ఐలోని సుధాకర్,స్వర్ణ విజయమండల సమాఖ్య మండలాధ్యక్షురాలు భేతి మంజుల, సిసి సహదేవ్,వీవోఏలు అక్కినపల్లి సరితా,హైమ,సుమతి,కమిటీ సభ్యులు కాసర్ల సౌమ్య,ఎండి ఖళిదా భేగం,ఐలోని రజిత,కీర్తి ఆదిలక్ష్మి,బూర్గు కవిత రైతులు సాదం యాదయ్య,లావుడ్యా వెంకటేష్,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నాన్ పల్లి నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



మల్హార్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ గూగులోత్ జగన్ నాయక్ ల ఆధ్వర్యంలో అన్నాన్ పల్లి యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్నాన్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కుడుముల శ్రీనివాస్ రెండో సారి ఎన్నికవగా ఉపాధ్యక్షులుగా అల్లూరి మధూకర్, ప్రదాన కార్యదర్శిగా నాంసాని కుమార్, కార్యదర్శిగా జాటోత్ సమ్మయ్య, కోశాధికారిగా కాసర్ల రమేష్, అధికార ప్రతినిధిగా భూక్యా శ్రీనివాస్, ప్రచార కమిటీ కన్వీనర్ గా బోయిని నవీన్, కార్యవర్గ సభ్యులుగా సజ్జల సురేష్, అల్లూరి రమేష్, ఇంజాపూరి శ్రీనివాస్, దూలం శ్రీనివాస్, సురేష్, రజినీకాంత్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం సులోచన, పిఏసిఎస్ డైరెక్టర్ సర్వనాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య స్వప్న రఘు, బూత్ కమిటీ అధ్యక్షులు నానుమాల కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో బిఆర్ఎస్ నాయకుడు మృతి

### మృతి పై పలు అనుమానాలు ?

### మృతదేహన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



గీసుగొండ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): అనుమానాస్పద స్థితిలో బిఆర్ఎస్ నాయకుడు మృతి చెందారు. ఈ ఘటన ఆదివారం గీసుగొండ మండలం 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచర్ల వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గొర్రెకుంటకు చెందిన 15వ డివిజన్ భారత రాష్ట్ర సమితి నాయకుడు ల్యాదేళ్ల లవ్ రాజు (45) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.శనివారం మధ్యాహ్నం హసన్ పర్తి పోలీస్ స్టేషన్లో పని ఉందని ఇంట్లో వారితో చెప్పి వెళ్లిన రాజు ఆదివారం అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు.మృతి పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.హత్య లేక ఆత్మ హత్య అనేది పోలీసుల దర్యాప్తులో తేలనుంది.ఘటనా స్థలానికి చేరుకున్న గీసుగొండ సీఐ విశ్వేశ్వర్,ఎస్.ఐ అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతి చెందిన ప్రదేశంలో డాగ్ స్క్వాడ్,క్లూస్ టీంలతో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# ఈడబ్ల్యూఎస్ పై దుష్ప్రచారాన్ని ఆపాలి

**ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు**

**ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి**

**జనవరి నెల లో లక్షమంది తో వరంగల్లో ఓసి సింహగర్జన సమరభేరి**

**ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు**

**పోలాడి రామారావు, రాష్ట్ర కన్వీనర్ గోప్ జైపాల్ రెడ్డి**









వరంగల్ టౌన్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న రాజ్యాంగ బద్ధంగా ఏర్పడ్డ ఈడబ్లూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు అసత్యపు ప్రచారాలను చేస్తూ ఆయా కులాల్లోని ప్రజలను మభ్య పెడుతూ చేస్తున్న కుట్రలను సాగనివ్వబోమని సామాన్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర కన్వీనర్ గొప్ జైపాల్ రెడ్డి లు అన్నారు. ఆదివారం వరంగల్ లో ఓసి జేఏసీ ఉమ్మడి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ జిల్లాల రాష్ట్ర ప్రతినిధుల సమావేశానికి రాష్ట్ర కన్వీనర్ గోపి జయపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామా రావు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కులాలకు రాజ్యాంగ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఏడున్నర దశాబ్దాలకు పైగా అమలు చేస్తున్నాయని తెలిపారు. దీంతో స్వార్ధ ఓటు బ్యాంకు రాజకీయ ఫలితంగా ప్రతిభగల ఓసి లకు విద్యా ఉద్యోగాల్లో 75 ఏళ్లుగా తీవ్రంగా నష్టం జరగడంతో, ఏళ్ల తరబడి ఓసి సంఘాల చేసిన అలుపెరుగని సుదీర్ఘ పోరాటాల ఫలితంగా రాజ్యాంగ సవరణ ద్వారా ఓసి పేదలకు కేంద్రం 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కొన్నేళ్ల క్రితం కల్పించినట్లు తెలిపారు. ఇట్టి రిజర్వేషన్లపటిష్టంగా అమలు చేయుటకు చట్ట బద్దతగల జాతీయ ఈడబ్ల్యూఎస్ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాము ఏ రాజకీయ పార్టీలకు ఏ కులాలకు ఏ మతాలకు వ్యతిరేకం కాదని అన్ని కులాల జనాభా దామాషా ప్రకారం ఆర్థిక స్థితి గతుల ఆధారంగా అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలన్నదే తమ ఓసి సంఘాల సమాఖ్య ధ్యేయమన్నారు.జనాభా దామాషా ప్రకారం ఓసి లకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఈడబ్ల్యూఎస్ ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ఓసి పేదలకు వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్ తో డిసెంబర్ నెలలో లక్ష మంది ఓసి సామాజిక వర్గీయులతో సమ్మక్క సారలమ్మ, వీర ఝాన్సీ లక్ష్మీబాయి ల పోరు గడ్డ వరంగల్ లో జనవరి నెల లో రాష్ట్ర స్థాయి ఓసి ల సింహగర్జన సభను నిర్వహించి సమర భేరి మోగిస్తామని రామారావు , జైపాల్ రెడ్డి లు వెల్లడించారు. సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సంఘాల రాష్ట్ర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ, 'రెడ్డి సంఘం తెలంగాణ' రాష్ట్రకన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చందుపట్ల నర్సింహారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల సంజీవ రెడ్డి, వైశ్య సంఘాల నేతలు దుబ్బా శ్రీనివాస్, తోట సురేష్, వంగేటి అశోక్, మాధవ్ శంకర్, వెలమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, బోయిన పల్లి పాపారావు, కమ్మ సంఘం నేతలు రాయపాటి వెంకటేశ్వర్ రావు సత్యనారాయణ కలాని మర్వాది సంఘం నేతలు మందటి వేణుగోపాల్ రాష్ట్ర ఓసి జేఏసీ మహిళా అధ్యక్ష కార్యదర్శి కంకణాల సరోజన, సంధ్యా రాణి జేఏసీ రాష్ట్ర నాయకులు రావుల నరింహా రెడ్డి,శశిధర్ రెడ్డి కామిడి సతీశ్ రెడ్డి, భూమ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, చకిలం రాజేశ్వర్ రావు, చల్లా రాంరెడ్డి,శ్రీనివాసా చారీ తదితరులు పాల్గొన్నారు.





## కుక్కల దాడిలో 8 గొర్రెపిల్లలు మృతి

**బోరున విలిపిస్తున్న రైతు**

**సుమారు 40 వేల ఆర్థిక నష్టం ... ప్రభుత్వం ఆదుకోవాలి**



తరిగొప్పుల అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: తరిగొప్పుల మండలంలోని జల్బాయి తండాలో ఆదివారం రోజున సాయంత్రం కుక్కల దాడిలో 8 గొర్రె పిల్లలు మృతిచెందాయని బాధితుడు సభావత్ సూర్య అన్నాడు ఎప్పటిలాగే శనివారం రాత్రి గొర్రె జీవాలను రాత్రి ఇంటికి తీసుకొచ్చి దొడ్డిలోకి పంపించి ఉదయం లేచి ఒక నెల వయసున్న చిన్నగొర్రె పిల్లలను ఇనుపకంచ జాలిలో వేసి గొర్రె జీవాలను మేత కోసం వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లాడు సాయంత్రం వేళ ఇంటి సమీపానికి వచ్చిన కుక్కలు జాలి లోకి చొరబడి అందులో ఉన్న 8 గొర్రె పిల్లలను చంపేశాయి వాటి విలువ సుమారు 40 వేల రూపాయలు ఉంటాయని ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు సూచించారు గొర్రె పిల్లలను చూసిన రైతు బోరున విలపించాడు గ్రామాలలో కుక్కల బెడద లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని లేకుంటే రాబోయే రోజుల్లో మూగజీవాలతో పాటు మనుషులను కూడా కరుస్తూ చంపేస్తాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు కుక్కలను కట్టడి చేయాలని బాధితులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

# పత్తి రైతుకు మద్దతు ధర అందని ద్రాక్షేన

**ప్రారంభం కానీ కాటన్ కార్పొరేషన్ పత్తి కొనుగోలు కేంద్రాలు**

**మార్కెట్‌కు పత్తి అమ్మకానికి తీసుకుని పోతే వ్యాపారస్తులు దోపిడీ**



నడి కూడ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : నడికుడ మండలం తో పాటు పరకాల ప్రాంతంలో తెల్లబంగారమైన పత్తి పంట రైతులు భారీ స్థాయిలో వేశారు. గత సంవత్సరం మిర్చి పంటను సాగు చేసినా రైతులు భారీ స్థాయిలో నష్టాలు చవి చూడడంతో ఈ సంవత్సరం ఖరీఫ్ పంటగా పత్తిని పెద్ద మొత్తంలో రైతులు విత్తనాలు నాటు కున్నారు. ఖరీఫ్ లో వర్షాలు ఆశించిన స్థాయిలో ప్రారంభంలో పడకపోవడం గత రెండు నెలల నుండి విపరీతంగా వర్షాలు కురవడంతో ఖాతా దశలో ఉన్న పత్తి వర్షాలకు పత్తి కాయలు రాలడం మూలంగా రైతాంగం నష్టాలను చూశారు. పత్తి ఎకరా సాగు చేస్తే ఎతరాకు 20 నుండి 30 వేల వరకు ఖర్చులు భరించి పత్తి పంటను కాపాడుకుంటున్నామని రైతులు తెలియజేస్తున్నారు. చీడ పీడలు ప్రకృతిని సైతం తట్టుకొని వచ్చిన కొద్దిపాటి పత్తిని కూడా అమ్మకం కోసం వ్యవసాయ మార్కెట్ కు పత్తి మిల్లులకు తీసుకొనిపోతే వ్యాపారస్తులు తేమ అధికంగా ఉందని పత్తి నాణ్యతగా లేదని 5000 నుండి 6000 వరకు మాత్రమే ఖరీదు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.చీడపీడలను తట్టుకొని అకాల వర్షాల మూలంగా ఎకరాపతి మూడు నుండి ఐదు గంటల వరకు దిగుబడి మాత్రమే వస్తుందని రైతులు తెలుపుతున్నారు. పండిన కొద్దిపాటి పత్తి అమ్ముకునేందుకు వ్యవసాయ మార్కెట్ కు పత్తి మిల్లుకు రైతులు తీసుకొని పోతే రైతులను వ్యాపారస్తులు నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని రైతులు రైతు సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఖరీఫ్ సంవత్సరం ప్రారంభం అయినప్పటినుండి రైతులకు కష్టాలు వదలడం లేదు పత్తి పంటను కాపాడుకునేందుకు అవసరమైన యూరియా బస్తాల కోసం రైతులు నానా అగచాట్లకు గురయ్యారు. వ్యాపార సిండికేట్ గా మారి యూరియా బస్తా తో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు అంటగట్టి అమ్మకాలు సాగించడంతో రైతులకు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులను నష్టాలు మాత్రం వదలడం లేదు. పత్తి రైతులకు మద్దతు ధర కాటన్ కార్పొరేషన్ ద్వారా అందిస్తామని పాలకులు అధికారులు చేస్తున్న ప్రకటనలు అమలుకు నోచుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్లలో పత్తి మిల్లులలో కాటన్ కార్పొరేషన్ పత్తి కొనుగోలు ప్రారంభించకపోవడం ప్రారంభించిన రైతుల నుండి పత్తి కొనుగోలు చేయకపోవడం కాటన్ కార్పొరేషన్ కు పత్తి అమ్మాలని చెప్పి ఉంటే రైతులకు భూమి సంబంధించిన పత్రాలు ఉండాలని ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు లింకు అయి ఉండాలని పత్తి అమ్ముకునే రైతులు ముందుగానే ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని నిబంధనలు ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు పండిన కొద్దిపాటి పంటను తమ అవసరాల నిమిత్తం పత్తి మిల్లులకు వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు తీసుకొని వెళితే పత్తి అమ్మినట్లయితే తాను పెట్టిన కూలీ డబ్బులు కూడా లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కూడా పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ అధికారులు రైతుల నుండి కాకుండా బినామీ పట్టాదారు పాసుబుక్కులతో కాటన్ కార్పొరేషన్ పత్తి కొనుగోలు చేసిందని అక్రమాలు జరిగాయని ఆరోపణలు వినవస్తున్నాయి. కొందరు కాటన్ కార్పొరేషన్ అధికారులు పత్తి కొనుగోలు అక్రమాలకు పాల్పడుతున్నారని రైతుల నుండి కొనుగోలు చేసిన వ్యాపారస్తులు బినామీ రైతుల పేరా సీసీఐకి అమ్మినట్లు గతంలో ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు పత్తి కొనుగోలులో సిపిఐ కొరివిలు పెట్టకుండా బస్తాలను కొనుగోలు చేయాలని రైతులు రైతు సంఘాలు నేతలు డిమాండ్ చేస్తున్నారు



# పట్టణాలకే పరిమితం అయిన విద్యార్థి సంఘాలు




ప్రభుత్వ బడుల సమస్యలను లేవనెత్తేది ఎవరు?
ప్రయివేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ ని ప్రశించేది ఎవరు ?
మండలంలో 2017 కి ముందు ఉన్న విద్యార్థి ఉద్యమాలు
ఆ తరువాత కనుమరుగు
సమస్యలు చెప్పుకోవడానికి ఎవరు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
సమస్యలతో మగ్గుతున్న పాఠశాలలు

కమలాపూర్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి విజయాలు సాధించేవి. విద్యార్థి సంఘాలు ఉన్నాయనే భరోసా తో విద్యార్థులు పాఠశాలలలో,వసతి గృహాలలో,డిగ్రీ కళాశాలలోని సమస్యలను విద్యార్థి నేతలకు చెప్పడంతో దశల వారీగా ఉద్యమాలను తీవ్రతరం చేసి ప్రభుత్వాల మెడలు వంచిన చరిత్ర ఎన్నటికీ చెరిగిపోదు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయకుంటే ఎక్కడ విద్యార్థి గొంతులు లేస్తాయో అని ప్రభుత్వాలు వనికిపోయేవి. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం కోసం విద్యార్థి,యువజన సంఘాలు చేసిన ఉద్యమం చరిత్ర లో లిఖించబడుతుంది. అప్పటి ఆంధ్ర పాలకులకు కంటి మీద కునుకులేకుండా చేసేవి. విద్యార్థి సంఘాల గర్జనకు తెలంగాణ నుండి మంత్రులుగా ఉన్న వారికి బయటకు వెళ్ళాలి అంటే చాలు వెన్నులో వనుకుపుట్టేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది అంటే అది విద్యార్థి సంఘాల పోరాట ఫలితమే అని చెప్పక తప్పదు. కమలాపూర్ మండలంలో విద్యార్థి సంఘాలు జేఏసీ గా ఏర్పడి అనేక పోరాటాలు నిర్వహించారు. జేఏసీ కన్వీనర్ గా ఎస్ఎఫ్ఐ నాయకులు బైరి నరేష్ కో కన్వీనర్ గా ఏఐఎస్ఎఫ్ నాయకులు మోటం సంపత్,ఎస్ఎఫ్ఐ నాయకులు ఒన్నూల డేవిడ్ సభ్యులుగా ఎస్ఎస్ఎఫ్ నాయకులు పల్లె ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, పెర్క రమాకాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు కొలుగూరి రాజు కుమార్,జన్ను వేణు గోపాల్,బాలయోగి, ఏబీవీపీ నాయకులు వలిగే యుగేందర్, టిఆర్ఎస్వీ నాయకులు వసంత రావు లు ముఖ్య భూమిక పోషించారు. స్వరాష్ట్రమే ధ్యేయంతో పాటు విద్యారంగ సమస్యలపై కూడా పోరాటాలు నిర్వహించారు. మండలంలో వంటా వార్పు,ఉప్పల్ రైల్ రోకో ఉద్యమంలో వారి పాత్ర చాలా గొప్పది. తెలంగాణ ఏర్పాటు తరువాత సీఎం అయిన కేసీఆర్ విద్యార్థి సంఘాల ఉనికిని కోల్పోయేలా అనేక నిర్బంధాలు విధించారు. విద్యార్థి సంఘాలు తలుచుకుంటే ఏమవుతుందో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చూసిన కేసీఆర్ ప్రశ్నిస్తే చాలు కేసులు పెట్టడం జైలు కి పంపడం ఉద్యమాలను అణిచివేయడం విద్యార్థి సంఘాలలో పని చేయాలంటేనే భయపడేలా చేశారు. కేసీఆర్ ను సవాల్ చేస్తూ నిలబడిన ఏఐఎస్ఎఫ్,ఎంఎస్ఎఫ్, పిడిఎస్యు విద్యార్థి సంఘాలు మండలంలో చాలా వరకు ప్రభావం చూపాయి. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఈటల రాజేందర్ అప్పుడు ఆర్థిక శాఖ మంత్రి గా ఉన్న విద్యార్థి సమస్యల పై అనేక ఉద్యమాలు చేశాయి. సీఎం కేసీఆర్ యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేయాలని చూసిన తరుణంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం వందలాది మంది విద్యార్థులతో కమలాపూర్ లోని మంత్రి ఈటల ఇంటిని ముట్టడించింది. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజనం పెడు తామన్న హామీని నిల బెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఇంటర్ విద్యార్థులతో ఖాళీ ప్లేట్లతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఆ ఉద్యమ




ఫలితంగా రెండు సంవత్సరాల పాటు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఈటల తన సొంత ఖర్చు తో నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులకు భోజనం అందించారు. మండలంలో ఏ విద్యార్థిగా ఎలాంటి ఆపద వచ్చినా చెప్పుకోవడానికి విద్యార్థి సంఘం ఉండేది. కానీ గత 7 ఏండ్లుగా ఇక్కడ విద్యార్థి సంఘాలలో పని చేయడానికి విద్యార్థులు ఆసక్తి చూపక వాటి నామరూపాలే లేకుండా పోయాయి. ఏఐఎస్ఎఫ్ జెండా పట్టి కొద్ది కాలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల శివ విద్యార్థి సమస్యలపై పోరాడిన స్థానిక నాయకుల సహకారం అందక ఆ గ్రామానికి చెందిన లీడర్ల బెదిరింపులు ఎక్కువ కావడం తో శివ కూడా జిల్లా నాయకత్వానికి పరిమితం అయ్యాడు. ఇప్పుడు ఉన్న విద్యార్థులలో ప్రశ్నించే తత్వం చచ్చిపోయి ఫ్యాషన్ వైపు వెళ్ళిపోయారు. విద్యార్థి తనకు జరుగుతున్న అన్యాయంపై కూడా స్పందించే పరిస్థితి లేకుండా పోయింది. అందరికీ న్యాయం జరిగితే నాకు జరుగుతుందిలే అన్న నిస్సహాయ స్థితిలో విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని లేవనెత్తడానికి ఒక్క విద్యార్థి సంఘం లేకపోవడంతో పాఠశాలలు భ్రష్టుపట్టిపోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. మండలంలో పార్టీలకు అనుబంధంగా ఉన్న విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు ఫోటోలకు,పేరుకు మాత్రమే ఉన్నాయి కానీ ఒక్కరోజు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్నది లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికడుతూ మౌలిక వసతులు సరిగా ఉన్నాయో లేవో చూసి లేకుంటే వసతులు కల్పించేలా ఉద్యమం నిర్వహించాలని,ఉద్యమలతోనే ఎదైనా సాధ్యమని మేధావులు,విశ్లేషకులు అంటున్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి ప్రతినిధి అక్టోబరు 19.మేజర్ న్యూస్: జిల్లా ప్రజలకు కలెక్టర్ రాహుల్ శర్మ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు పర్యవేక్షణలో ఉండాలని కలెక్టర్ సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దీపావళి వెలుగులు ప్రతి ఇంటికి సంతోషం, ఆరోగ్యం, ఆనందాన్ని నింపాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ టౌన్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నానని ఎంపీ పేర్కొన్నారు. బాణా సంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తి శ్రద్దలతో పండుగ జరుపుకోవాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు

## దశదినకర్మ కార్యక్రమంలో

## పాల్గొన్న సోదా రామకృష్ణ



పరకాల, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, అడ్వకేట్ ఒంటేరు రాజమౌళి, ఏకు బొబ్బిలి, రేండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మార్చే వ్యక్తి వెంకన్న కాదు

వెంకన్నపై అనుచిత వ్యాఖ్యలు ఆపాలి!
దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగింది
బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు



పరకాల, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణానికి చెందిన ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిందని ఆ అభివృద్ధిని ఎవరు కాదన లేరని బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆలయ అభివృద్ధిలో నాలుగు పర్యాయాలు చైర్మన్ గా పని చేసి, భక్తుల మన్ననలు పొందిన వ్యక్తి అని అన్నారు. తాజాగా ఆలయానికి సంబంధించిన భూమి వ్యవహారాన్ని రాజకీయం చేస్తూ కొందరు వాస్తవాలు తెలియకపోయినా మాట్లాడే ధోరణిని ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఆలయ అభివృద్ధిలో తమ పాత్రను వివరించకుండా, గత చైర్మన్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ అభివృద్ధిలో భాగంగా గందె వెంకటేశ్వర్లు చేసిన సేవలు పరకాల ప్రజల అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఆయన హయాంలో ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగిందని, ఆర్థికంగా గుడి దృఢంగా నిలబడిన విషయం దేవస్థానం రికార్డుల్లో స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం గుడికి మీరు ఎంత సహాయం చేశారో, గందె వెంకటేశ్వర్లు కుటుంబం ఎంత సేవచేసారో గుడి రికార్డులు చెబుతాయి. ఆలయానికి తోడ్పాటు ఎవరిది అనేది పత్రికా ప్రకటనలకోసం కాదు, రికార్డులు ఒకసారి పరిశీలించుకోవాలని ప్రస్తుత చైర్మన్ రాజేశ్వరరావును సూటిగా ప్రశ్నించారు. రాజకీయ లబ్ది కోసం పార్టీలను మార్చే వ్యక్తి వెంకటేశ్వర్లు కాదన్నారు. నోరు జాగ్రత్తగా ఉపయోగించాలని, దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములపై తక్కువ మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని, చిల్లర వ్యాఖ్యల ద్వారా మీ గౌరవాన్ని కోల్పోవద్దన్నారు.

## మరణించిన గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

### రేగొండ గౌడ సంఘం తరఫున రూ.5,000 అందజేత



రేగొండ, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన బండి లింగమూర్తి, సంపత్ల తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషాద ఘటనపై ఆదివారం రేగొండ గౌడ సంఘం సభ్యులు కుటుంబానికి సంతాపం తెలియజేశారు. మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో సంఘం తరపున రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మన సంఘంలోని ప్రతి సభ్యుడు ఒకరినొకరు అండగా నిలవాలని, ఇలాంటి బాధాకర సమయంలో సహాయం చేయడం గౌడ సంఘం బాధ్యతగా, ధర్మంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఐక్యతకు ఇది ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తడక మల్లేష్ గౌడ్, గండి శంకర్ గౌడ్, పోడేటి సుదర్శన్ గౌడ్, మాడగాని శంకర్ గౌడ్, గండి వెంకన్న గౌడ్, కత్తి శంకర్ గౌడ్, తడుక సతీష్ గౌడ్, కొండా మల్లయ్య గౌడ్, గండి శేఖర్ గౌడ్, పోడేటి వీరస్వామి గౌడ్, పాలకుర్తి శ్రీను గౌడ్, మాడగాని సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ పద సంచలన్ కార్యక్రమం



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 19,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ ఖండ కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన పద సంచలన్ కార్యక్రమంఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది స్వయం సేవకులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. వారందరూ స్వయంగా సంఘ గణవేష్ కొనుక్కొని వారి వారి గ్రామాల నుంచి ఖండ కేంద్రానికి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం శివునిపల్లి శివాలయం నుండి స్టేషన్ ఘనపూర్ పురవీధుల గుండా సాగి ఘనపూర్ మార్కెట్ మైదానంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో 138 మంది గణవేష్ దారి స్వయం సేవకులు అలాగే 25 మంది గణవేష్ లేకుండా పాల్గొన్నారు. చాలా మంది ఈ రూట్ మార్చ్ ను అనుసరించారు. అనేకమంది సంఘ అభిమానులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు.

## బీసీ జెఏసి బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు




గణపురం,రూరల్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: శుక్రవారం 18న బీసీ జెఏసి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తలపెట్టిన బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భూపాలపల్లి బీసీ జేఏసీ మహిళా అధ్యక్షురాలు మేకల రజిత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ అన్ని కుల సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు బంద్ కు సంఘీభావం తెలిపారని అదేవిధంగా వివిధ శాఖల అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందజేశారని వారందరికీ బీసీ చేసి రుణపడి ఉంటుందని రజిత అన్నారు. రాబోయే రోజుల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన కోసం అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయంలో డ్రోన్ల శకం ఆరంభం

### అదునిక టెక్నాలజీకి అనుగుణంగా దూసుకెళ్తున్న వ్యవసాయం

మల్హార్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : అదునిక రంగాల్లో రోజు రోజుకు దూసుకు పోతున్న కాలం ఇది. నిత్య నూతన ప్రయోగాలు, పరిశోధనలతో కొత్త యాంత్రాలు సైతం పరిచయం అవుతున్నాయి. వ్యవసాయ రంగంలో శ్రమను తగ్గించేందుకు నూతన యంత్ర పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయి. ఈ కోవకి చెందినదే డ్రోన్. వ్యవసాయ రంగంలో ఇప్పుడు డ్రోన్ స్ప్రే పాత్ర





అమోఘంగా రైతులకు ఉపయోగపడుతుంది. రైతులు ఎరువుల పిచికారి సమయంలో కూలీల సమస్యలకు మనిషితో సంబంధం లేకుండా వివిధ పంటలకు ఎరువులు పిచికారి చేస్తు సమయం, నీటి ఆదా తో పాటు హెచ్చు తగ్గులు లేకుండా స్ప్రే చేస్తు వివిధ రసాయనాల వాసనతో వచ్చే ప్రమాదాలను





సైతం దూరం చేస్తు పంట సాగులో ఒకే విధంగా స్ప్రే చేస్తు రైతులకు భవిష్యత్తులో ఆశాకిరణంగా మారిందనే చెప్పవచ్చు. ఈ డ్రోన్ స్ప్రే ఇంతకు ముందు వివిద దేశాల్లోని రైతులు ప్రయోజనం పొందగా నేడు మన దేశ మారుమూల గ్రామాల్లో సైతం డ్రోన్ స్ప్రే వాడకం పట్ల రైతలు మొగ్గ చూపుతున్నారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు కృషి చేస్తున్నాయి. ఈ కొత్త సాంకేతికతను అవసరంగా గుర్తించి వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు అనేక చర్యలను సైతం ప్రవేశపెట్టింది.దీంతో మారు మూల గ్రామాల్లో రైతలు వీటి పట్ల మొగ్గు చూపుతున్నారు.





## త్రాగు నీటి కొరకుఎస్సీ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో రాస్తారోకో

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 19,మేజర్ న్యూస్(సూర్య): తమ కాలనీకి వారం రోజులుగా త్రాగు నీరు రాకపోవడంతో ఆగ్రహించిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని ఎస్సీ కాలనీ వాసులు ఆదివారం ఖాళీబిందెలతో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా తమ కాలనీకి త్రాగు నీరు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. మున్సిపాలిటి వాళ్ళు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాస్తారోకో విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్





రాధాకృష్ణ హుటాహుటిన రాస్తారోకో నిర్వహిస్తున్న స్థలం వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకుని సాయంత్రం కళ్ళ త్రాగు నీటిని అందిస్తానని హామీ ఇవ్వడంతో కాలనీ వాసులు రాస్తారోకో విరమించారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, చింత ఎల్లయ్య,చింత భాస్కర్,చింత ప్రభుదాస్,చింతశ్రీనివాస్,చింత తిరుపతి,చింత ప్రణయ్,చింత బుజ్జమ్మ,చింత సుశీల తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు

### క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

కాటారం, అక్టోబర్ 19 , మేజర్ సూర్య న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన డిపిఎల్-10 క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన విజేత జిసిఏ టీం మరియు రన్నర్ అప్ హరీష్-11 టీం జట్లకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు బహుమతులు అందజేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, పట్టుదల, జట్టు స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయని అన్నారు. యువత దేశ భవిష్యత్తు అని, వారు చదువుతో పాటు






క్రీడలలోనూ ప్రతిభ చూపి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అదే విధంగా యువత సామాజిక సేవ, ప్రజాసేవ రంగాల్లో ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రోత్సాహంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహాదేవపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షురాలు కుంభం స్వప్న, కిసాన్ సెల్ అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి, మంథని నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

గణపురం రూరల్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గణపురం మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి నానమ్మ పోరెడ్డి సత్యమ్మ ఇటీవల మృతి చెందగా నేడు వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మెన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, దేవిశెట్టి రాంనర్సిం హారావు, జక్కుల కొమురయ్య, మొగిలి శ్రీనివాస్, ఒద్దుల లక్ష్మారెడ్డి, జన్ను సుమన్, తదితరులు పాల్గొన్నారు.





# నాచారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మల్హర్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని నాచారం యూత్ కాంగ్రెస్ కమిటీని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రదాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ ఎంపిపి ఇస్నపు రవి ఆద్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాచారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగ కోట శ్యామ్ సుందర్, ఉపాద్యక్షు లుగా దుండ్ర అనీల్, ప్రదాన కార్యదర్శిగా బండ రఘు, కార్యదర్శిగా బోయిని వెంకటేష్, కోశాధికారి గా ఇస్నపు అనీల్, అధికార ప్రతినిధిగా కన్నూరి వెంకటేష్, ప్రచార కమిటీ కన్వీనర్ గా బానోత్ మహేందర్, కార్యవర్గ సభ్యులుగా సప్పిడి రవి, పెరుక లక్ష్మణ్, దుండ్ర శ్రీకాంత్, ఇస్నపు అన్వేష్, అజయ్, యోగి అంజి సతీష్, చక్రి ఎన్నికయ్యారు. ఈ కార్యక్ర మంలో మండల ప్రదాన కార్యదర్శి మావురపు వెంకన్న, బూత్ కమిటీ అధ్యక్షులు కన్నూరి అశోక్ మాజీ ఉపసర్పంచ్ ధరవత్ శారద రవి. మాజీ వార్డు సభ్యులు తూటి దేవేందర్ గాజు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నూరి రవి, ఒర్రె వెంకటేష్, సీనయర్ నాయకులు మామిండ్ల శ్రీనివాస్, అల్లం శ్రీశైలం, బండారి చిన్న ముత్తయ్య, పెరుక రమేష్, ఇస్నపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో

## జెండా ఆవిష్కరణ

కన్నాయిగూడెం, అక్టోబర్ 19(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలో ఆదివారం రోజున కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్లు గీత కార్మిక సంఘం 68 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తాటి యాదగిరి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం గౌరవ



అధ్యక్షులు మారగోని రాజు గౌడ్, మండల అధ్యక్షులు పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యక్షులు తాటి లచ్చులు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి బత్తిని స్వామి గౌడ్, తాడూరి శ్రీధర్, సొసైటీ అధ్యక్షులు తండ ప్రభాకర్,పాలకుర్తి కొమురయ్య, కొరకొప్పుల లక్ష్మీనారాయణ,అరెళ్ల వేణు, తాటి కనకసేన, కోడూరు చంటి, పాలకుర్తి వెంకన్న, కొరకొప్పుల దీపక్ రాజు, పానుకంటి రామూర్తి, పాలకుర్తి రంజిత్, చీకటి రాజు, పాలకుర్తి బిక్షపతి, దేవరకొండ నవీన్, శివాజి, సదానందం, ముక్కెర రాజు, శంకరయ్య, ప్రశాంత్, నరేష్, నాగేష్, తాటి రవీందర్, విక్రమ్, చంద్ర మౌళి, గంగరాజు, భరత్, భాను, చేతన్, సమ్మయ్య, క్రిష్ మరియు 20మంది కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

## కాటాపూర్ యువతికి తెలంగాణ

## సచివాలయంలో ఉద్యోగ నియామకం




తాడ్వాయి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ప్రభుత్వం నిర్వ హించిన గ్రూప్-ఐఐ ని యామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో కాటాపూర్ గ్రామానికి చెందిన బెల్లం కొండ నవీన (తండ్రి, బెల్లంకొండ రాజమౌళి) తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (జిఏడి) గా నియామక పత్రాన్ని స్వీకరించారు. వివాహం అయిన 12 సంవత్సరాల తరువాత ఇద్దరు చిన్న పిల్లలతో పాటు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూనే,మూడు సంవత్సరాలపాటు కష్టపడి, పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం విశేషం.నవీన భర్త తడక కరుణాకర్ గౌడ్, సెంట్రల్ ఎక్సైజ్ జీఎస్టీ విభాగంలో సూపరింటెండెంట్గా పనిచేస్తున్నారు. ఆయన ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతో నవీన చెన్నైలో ఎటువంటి కోచింగ్ లేకుండా స్వయంగా సిద్ధమై ఈ విజయాన్ని సాధించారు.నవీన మాట్లాడుతూ - కృషి, పట్టుదల, కుటుంబం ఇచ్చిన మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైంది అని, ప్రజల సేవలో భాగమవుతూ నిబద్ధతతో పనిచేయడం నా లక్ష్యం అని తెలిపారు.ఇప్పటికే రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె, గ్రూప్-ఐఐఐ, ఐ౧ పరీక్షలలో కూడా ఉత్తమ ర్యాంకు సాధించి, మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ప్రత్యేకత. కాటాపూర్ గ్రామ ప్రజలు, బంధు వులు, మిత్రులు నవీనకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# సమ్మక్క సారక్క తల్లులు ధర్మం ధైర్యం త్యాగం యొక్క ప్రతీకలు

### అడవి బిడ్డలు అందరికీ ఆదర్శం

### దత్తగిరి పీఠాధిపతులు



తాడ్వాయి అక్టోబర్ 19మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారక్క స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని దత్తగిరి పీఠాధిపతులు అవధూతగిరి, సిద్ధేశ్వరా నందగిరి మహారాజులు అన్నారు.ఆయన బృందం మేడారం సందర్శించిన అమ్మవార్ల గద్దెలపై ఆదివాసి ఆచార సాంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా జాతరను పురస్కరించుకొని జాతర పరిసరాలలో ప్రభుత్వ ఏర్పాట్లు అభినందనీయం అన్నారు. మేడారం గ్రామంలోని సుప్రసిద్ధ సమ్మక్క–సారక్క దేవస్థానాన్ని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు,సనాతన ధర్మ సంరక్షకులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ, సమ్మక్క సారక్క తల్లులు ధర్మం, ధైర్యం, త్యాగం యొక్క ప్రతీకలు. వారు చూపిన స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శనం చేస్తుంది. మనం ధర్మం కోసం, సమాజ మేలు కోసం నిబద్ధతతో ఉండాలి అని పేర్కొన్నారు.ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం జాతర ఉత్సవాల నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లు అభినందనీయమని అన్నారు. రాబోయే 2026 జనవరిలో జరగనున్న జాతర కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించడం పట్ల వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందించారు.ఆలయాలు మన ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలు. వాటి పరిరక్షణ, అభివృద్ధి ప్రతి భక్తుడి బాధ్యత. సమ్మక్క సారక్కల స్ఫూర్తితో మన జీవితాన్ని ధర్మమార్గంలో నడిపితే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుంది తెలిపారు. మొదట పీఠాధిపతుల కు దేవస్థాన అధికారులు వినయ్ కుమార్, మధుసూదన్ అర్చకులు పూర్ణకుంభంతో స్వామీజీలకు ఘన స్వాగతం పలికారు. స్వామీజీలు ఆలయ దర్శనం అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### దీపావళి శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్: చీకట్లను తొలగించి వెలుగును అందించే పండుగ దీపావళి అని దీపావళి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్\ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపే దీపావళి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులందరితో కలిసి జిల్లా ప్రజలందరూ సంతోషం గా సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు కలెక్టర్ పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల కై పక్కా కార్యచరణ

### వివిధ శాఖల అధికారులకు బాధ్యతలు

### ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి సీజన్ లో జిల్లా యంత్రాంగం రికార్డు సృష్టిస్తోందని అదే స్ఫూర్తితో వానాకాలం సీజన్ కి సంబంధించిన దాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పక్కాగా కార్యచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకు వచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లా లో 287 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు జరిగిన వరి కోతల ఆధారంగా కొనుగోలు కోసం వచ్చే ధాన్యాం కి అనుగుణంగా 99 కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యాయని మిగతావి కూడా అతి త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు . ఇప్పటి వరకు 592 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని వాటికి సంబందించిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం పూర్తయిందన్నారు. ప్రతి కేంద్రం కు జిపిఓ లు అలాగే గ్రామ, మండల, డివిజన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి లో వివిధ శాఖల అధికారులను నియమించామని తెలిపారు.వీరందరుఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూస్తారన్నారు.అంతే కాకుండా ధాన్యం నాణ్యత విషయం లో టెక్నికల్ గా వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు కూడా అధికారులను నియమించామన్నారు. గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రైతులకు కనీసం మౌలిక వసతులు ,లోడింగ్ అన్ లోడింగ్ లో జాప్యం రాకుండా తగు రవాణా సదుపాయాలు మొదలగునవన్నీ ప్రతీ కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఏ రోజు కా రోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వాటి వివరాలను రిజిస్టర్ లో, ట్యాబ్ లో నమోదు చేసి వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించామన్నారు. కేంద్రాల నిర్వహకులు, పర్యవేక్షణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా ముగిసేలా చేసి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.







## టిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ తరుణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దాస్యం

కాజీపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా వారియర్ గబ్బర్ కరుణ్ (సిద్దు) పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ విచ్చేసి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి, స్వీట్ తినిపించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో చురుకుగా పనిచేస్తున్న యువ నాయకుడు, సోషల్ మీడియా లో దూసుకుపోతున్న గబ్బెట కరుణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దాస్యం విజయభాస్కర్, 47వ డివిజన్ అధ్యక్షులు దువా కనకరాజు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.

# గంజాయి పట్టివేత

## ఇద్దరు అరెస్ట్.. పరారీలో ఒకరు

కాటారం, అక్టోబర్ 19, మేజర్ సూర్య న్యూస్: అక్రమంగా గంజాయిని స్వీకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ తరలించినట్లు కాటారం ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం కాటారం మండలం పోతుల్వాయి శివారులో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనిపించారని, పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకుని విచారించగా గంజాయి సేవిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు. కిష్టంపేట గ్రామానికి చెందిన సుతారి శ్రీకాంత్, కమలాపూర్ గ్రామానికి చెందిన ఎండి సోహెల్ ను అరెస్టు చేయగా,మద్దులపల్లి గ్రామానికి చెందిన మేకల అజయ్ అనే వ్యక్తి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు.. దొరికిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని వారి వద్ద నుండి1.570 కేజీల గంజాయిని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. దొరికిన ఇద్దరు వ్యక్తులను జ్యూడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఇతర ప్రదేశాలలో గంజాయి కలిగి ఉన్న, విక్రయించిన అతి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దశదినకర్మ కి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నెక్కొండ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ సుశీలమ్మ మృతిచెందగా ఆదివారం నెక్కొండలో దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గొంతు మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్,నాయకులు డాక్టర్ పులి అనిల్,కిషన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్ ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ ,తోకల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మాదటి శ్రీనివాస్ లావుడ్య తిరుమలేష్,అనుముల శ్రీధర్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష –రాముగుంటుపల్లి ప్రభాకర్ రావు మెట్టు నర్సింహా రెడ్డి వజ్రాల శేఖర్ రెడ్డి ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి బంజర్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు వనం యాకాంతమ్ ఇదునూరి ప్రభాకర్ ఎడ్ల సురేందర్ మాచర్ల శేషగిరి ఇండ్ల రవీందర్ దుడిమెట్ల రాజమౌళి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలలపై శునకాల దాడికి బాధ్యులెవరు?

### వీధి కుక్క దాడి బాలుడికి గాయాలు



తొర్రూరు అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన పబ్బాల రాము గౌడ్ కుమారుడు పబ్బాల అయాన్ అనే బాలుడు ఆదివారం వీధి కుక్క దాడిలో గాయపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన తొర్రూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోజురోజుకు వీధి శునకాల దాడిలో పసి మొగ్గలు బలవుతున్న అటు అధికారులు గానీ ఇటు ప్రజాప్రతినిలు గాని పట్టించుకున్న దాఖలాలు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. వీధి శునకాలకు ఉన్న రక్షణ కూడా ప్రజలకు లేదా అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు దేశ ప్రధాన న్యాయస్థానం అయినా సుప్రీంకోర్టు వీధి శనకాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని పలుమార్లు ప్రభుత్వాలను మందలించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోకపోవడం విశేషం. గ్రామంలో వీధి శునకాలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు మేల్కొని వీధి కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు.

## నివాళులు అర్పించిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్



పరకాల, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రేగూరి జైపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ దశదినకర్మ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని రంగమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారితోపాటు పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం మరియు చొక్కా రావు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న సోదా రామకృష్ణ



పరకాల, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరీ విజయపాల్ రెడ్డి తల్లి రేగూరీ రంగమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట సమన్వయ కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, అడ్వకేట్ ఒంటేరు రాజమౌళి, ఏకు బొబ్బిలి, రేండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ, కార్పొరేట్ యాజమాన్యాయలకు దోసి పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన సమరశీల పోరాటాలకు సిద్ధంకావాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 19 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పోలం కొండయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ మండల మహాసభలో ముఖ్య అథిదిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కార్మిక, కర్షక, ఉధ్యోగ వర్గాలు జరిపిన అనేక పోరాటాల పలితంగా సాదించుకున్న 44,కార్మిక చట్టాలను కుదించి కార్పొరేట్ యాజమాన్యాన్యాలకు అనుకూలంగా ఉండే విదంగా 4,కోడ్స్ గా మార్చడం జరిగింది అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయో పై వర్గాల ప్రజలు అర్ధం చేసుకొని తిరుగు భాటుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు,రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి ఎన్నికల తర్వాత ఒక్కటీ అమలు చేయడం లేదన్నారు భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ భోర్డును ప్రైవేట్ పరం చేసారు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు రూ 10,000/- వేతనాలు చెల్లిస్తామని ఇప్పటికీ అమలు చేయలేదు అన్నారు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలకు చేసిన వాగ్ధానాలను అమలు చేయలేదు అన్నారు, సెకండ్ ఏ, యన్,యం, లను రెగ్యులరైజ్ చేస్తామని అమలు చేయలేదు అన్నారు, సివిల్ సప్లై, జీసీసి హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీ కార్మికుల సమగ్ర సంక్షేమ భోర్డుఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు, అలాగే పాఠశాలలలో పనిచేస్తున్న స్కావెంజర్లకు వేతనాలు నేరుగా వారి ఖాతలలలో జమ



చేయాలని డిమాండ్ చేసారు, ప్రృభుత్వ వైధ్యశాలలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల వేతనాలు ఏనెలవి ఆనెలలోనే చెల్లించాలని, ప్రభుత్వ ఉధ్యోగులకు ఓల్ పెన్సన్ విధానము అమలు చేయాలని డిమాండ్ చేసారు ఇంకా కర్షకులు సంబ్బంద వర్గాల ప్రజలు ఎధుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, అంధరినీ రెగ్యలరైజ్ చేసే వరకూ పోరాటాలు ఉధ్రుతం చేయాలని పిలుపు నిచ్చారు, అనంతరం ఏఐటీయూసీ మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది, ఈ సమావేశంలో పాల్గొన్న వారు,భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యధర్శి కొక్కుల రాజేందర్,వివిధ రంగాల కార్మికులు, కట్ల రాజు, పోధెం రమేష్,కుడుముల మ్మక్క, పోధెం సమ్మక్క, తధితరులు పాల్గొన్నారు

# గీత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలి



గోవిందరావుపేట, అక్టోబర్ 19 (మేజర్ న్యూస్) : కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని గీత కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేశారు. మండలంలోని చలవాయి గ్రామంలో ఆదివారం కల్లు గీత కార్మిక సంఘం 68 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గౌడ సంఘం నేతలు అధ్యక్షుడు మద్దెల ఐలుమల్లు గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వత్సవాయి సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఏజెన్సీలో కల్లుగీత కార్మికులు పడుతున్న అవస్థలు చూసి ప్రభుత్వము 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పింఛను, బైకులు, సేఫ్టీ మోకులు, సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు మునీగాల సదానందం గౌడ్, సభ్యులు చెవుగానీ ఆంజనేయులు గౌడ్, మాచర్ల ఏలేంద్రం గౌడ్, అన్నాపురం మల్లయ్య గౌడ్, శారగాని రాము గౌడ్, ఎరుకొండ రాముడు గౌడ్, అన్నాపురం సదయ్య గౌడ్, మద్దెల నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో గుంతలను పూడ్చిన వసంత్ బృందం



కాజీపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో వసంత్ మిర్జా ఫయాజ్ సర్వర్ భాష యాసిన్ మరి కొంతమంది ఏర్పడి త్రినగరంలో రోడ్లపై గుంతలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులకు మరియు త్రిచక్ర వాహనదారులకు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో పోలీసు వారి సహకారంతో గుంతలను కాంక్రీట్ తో పూర్తి సరి చేయడం జరిగింది.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య

### మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు

మల్హర్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మండల ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా తాడిచెర్ల ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు లు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దీపావళి పర్వదినం రోజున ప్రతి ఇంట సంతోషం వెల్లి విరిసి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యంగా అష్టైశ్వర్యాలతో ఉండాలని, ప్రజలందరి జీవితాల్లో మరిన్ని కొత్త కాంతులు నిండాలని ఆకాంక్షించారు.



# రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్),అక్టోబర్19,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం వెంకటాద్రిపేట, శ్రీపతిపల్లి,లింగంపల్లి,కొండాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అలాగే మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ధాన్యంకొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తుందన్నారు. రైతులు దళారులని ఆశ్రయించి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2389,బి గ్రేడ్ కు 2369 రూపాయలు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు .సన్నాలకు 500 రూపాయలు బోనస్ అందజేస్తుందనిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగు నీరు,లైటింగ్,ఒక వాచ్ మెన్ ను ఏర్పాటు చేయాలని నిర్వహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్,స్టేషన్ ఘనపూర్ మండలాధ్యక్షులు గడ్డమీది సురేష్,జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఉమ్లానాయక్, మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు,మాజీ ఎంపీటీసీ ఎన్నకూస



కుమార్,నాయకులు రంగు రమేష్,బాలరాజు ఎపీఎం పిట్టల నరేందర్, ఏఈవోలు బూర్ల నర్సింహులు, జయశ్రీ,రైతులు,మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల ,అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ ఇటీవలే మృతి చెందగా ఆదివారం వారి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో యువ రైతు గల్లంతు

### పడవల సహాయంతో గాలింపు చర్యలు



వెంకటాపురం, నూగూరు అక్టోబర్ 19, సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలం అలుబాక గ్రామానికి చెందిన షేక్ పాషా అనే యువ రైతు ఆది వారం మధ్యాహ్నం గోదావరిలో గల్లంతైన ఘటన తెలిసింది. సమాచారం ప్రకారం. పాషా వ్యవసాయ పనుల నిమిత్తం గోదావరి మధ్యలో ఉన్న లంకకు వెళ్తుండగా లంక కింద ఉన్న మడుగులో లోతు అంచనా వేయక పోవడంతో మునిగి పోవడం జరిగింది. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఆయన బయటకు రాలేకపోయాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు నాటు పడవల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు పాషా ఆచూకీ తెలియరాలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీస్తున్నారు భాషాకి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.



# సూర్య కథనానికి స్పందన







అల్లుకున్న తీగలు
పొంచి ఉన్న ప్రమాదం
భయాందోళనలో స్థానికులు

దంతాలపల్లి,అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మం కేంద్రంలో విద్యుత్ స్తంభాలతో ప్రమాదం పొంచి ఉన్నది. పలుచో ట్రాన్స్ఫార్మర్ తో పాటు స్తంభాలు,వైర్లను చెట్ల కొమ్మలు,పిచ్చి మొక తీగలు చుట్టేశాయి. కరెంటు తీగలను అల్లుకున్నాయి. దీంతో విదు సరఫరాలో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరుగుతాయని స్థానికు భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వ దగ్గర, ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా, ఎస్సీ బాలుర వసతి గృ ముందు ఉన్న స్తంభాలతో పాటు మరికొన్ని చోట్ల పిచ్చి మొక్కలు తీ అల్లుకున్నాయి. వర్షాలు వస్తే వర్షం నీటిక కింది నుంచి పారిన చెట్ల తీ నుంచి కరెంటు సరఫరా అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని విదు అధికారులే చెబుతుంటారు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదాలు జర ముందే విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలను,అల్లుకున్న తీగల తొలగించి, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మీద భారం పడకుండా, విదు సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజ కోరుతున్నారు.



## స్పందించిన విద్యుత్ అధికారులు

దంతాలపల్లి,అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న తీగలు పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షిక పేరిట అక్టోబర్ 18 న ప్రచురితమైన సూర్య కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు.ఆదివారం స్థానిక లైన్మెన్ సైదులు ఆధ్వర్యంలో సిబ్బంది పల్లె ప్రకృతి వనం, ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న పిచ్చి మొక్కల తీగలను,చెట్ల కొమ్మలను తొలగించి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా లైన్మెన్ సైదులు మాట్లాడుతూ దంతాలపల్లి మండల కేంద్రంలో వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని,తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లు

### - పట్టించుకోని అధికారులు







బచ్చన్నపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్( సూర్య) : బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనిలో విద్యుత్ స్తంభం మరియు కరెంటు వైర్లు ప్రమాదకర స్థితిలో వేలాడుతూ ఉన్నాయి. బారి వర్షాలు కురిసినప్పుడు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని నివసిస్తున్నట్లు కాలనీ వాసులు తెలిపారు. సమస్యను పలుమార్లు అధి కారుల దృష్టికి తీసుకువెల్లిన పట్టించు కోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు దృష్టి సారించి ఎటువంటి ప్రాణాపాయం జరగకముందే సమస్యను పరిష్కరించాలని కోరారు.

# కల్లుగీత కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ




### - మండల అధ్యక్షుడు కారుపోతుల అనిల్

దంతాలపల్లి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని ఆగాపేట,నిదానపురం గ్రామాల్లో కల్లుగీత కార్మిక సంఘం మండల అద్యక్షులు కారుపోతుల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం కేజీకేఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం ఏర్పడి 68 యేండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జెండాను ఆవిష్కరించామని,ప్రతి గీత కార్మికునికి సేఫ్టీ మోకులు,ద్విచక్ర వాహనాలు తదితర సబ్సిడీ పథకాలు ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామానికి రావడానికి కృషి చేస్తున్నామని, గీత వృత్తిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కల్లుగీత కార్మికులంతా ఐక్యంగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు గుండగాని లింగయ్య,కొత్త అంతయ్య,యాకయ్య,పూజారి జనార్దన్, కొత్త కొమురెల్లి,గుండగాని భరత్,పూజారి లాలు, పూజారి వెంకన్న, సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.




# కరెంటు వారి కథ ఇట్ల పట్టించుకోకపోతే ఎట్లా

### - స్వాగత తోరణమ? కరెంటు స్తంభమ?

### - భయం గుప్పిట్లో చెరువు ముందు తండా గ్రామస్తులు





కొడకండ్ల అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీ లో నిత్యం రాకపోకలు జరుగుతూ ఉంటాయి. పూర్తి వివరాలు కొడకండ్ల నుండి మొండ్రాయికి వెళ్లే దారిలో గ్రామపంచాయతీకి సమీపాన రెండు కరెంటు స్తంభాలకు రోడ్డుకు ఇరువైపులా దట్టంగా తీగలు అల్లుకొని ఉన్నయి.ఏదైనా ప్రమాదం జరిగితే దీనికి ఎవరు బాధ్యులు అని స్థానికులు వాపోతున్నారు.

# పెదపూడిది పెద్ద మనసు

- వయసులో చిన్నతనం
- సేవా కార్యక్రమంలో హుందాతనం
- నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యువకుడు

**కొడకండ్ల,అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):** తనుచేసే సేవలు కొడకండ్ల గ్రామ ప్రజలతో మరింత బంధాన్ని పెంచాయి. తను చేసిన ఏ పనిలోనైనా హుందాగా వ్యవహరిస్తాడు. ఎవరిలోనైనా కలిసిపోయే గుణం. అదే అతని మ్యానరిజం. తన మాట(ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్) ఓ ప్రతిఘటన ప్రసన్న పేరు యాదృచ్ఛికమే అయినా పేరులో ఉంది ప్రసన్న అంటే ప్రజా శ్రేయస్సుకు పాటు పలువురి నోట వినిపించే మాట పెదపూడి ప్రసన్న పై ప్రత్యేక కథనం.వాడికి ఎంత ఉంటే ఏం లాభం... ఎంగిలి చేతితో కాకిని కూడా కొట్టడు అని పిసినారిని ఉద్దేశించి మాట్లాడటం మనం తరచూ వింటుంటాం. ప్రసన్న చిన్న వయసులోనే తోటి వారికి సహాయ పడాలని తపనతో తన తోటి స్నేహితులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చిన్నతనం నుంచే చూసి ఎదిగాడు. తను పెద్దయ్యాక తన వంతు ఏదైనా సాయం చేయాలని సంకల్పించాడు. తనకున్న కొద్దిపాటి ఆదాయంతో భార్యా పిల్లలతో గ్రామంలో ఉంటున్నాడు తన సంపాదన లో కొంత భాగాన్ని సమాజ సేవకు వెచ్చిస్తున్నాడు.

**కుటుంబ నేపథ్యం**

జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన పెదపూడి జాషువా,నవమణి దంపతులకు ముగ్గురు సంతానం కాగ మూడో సంతానమే ప్రసన్న. మధ్యతరగతి కుటుంబంలో 1988సంవత్సరంలో జన్మించాడు. ఆయన తోడ అన్న సతీష్ కుమార్, అక్క హెమీమా ఉన్నారు. భార్య ప్రశాంతి, న్యాన్సీ డెన్ని బెన్ని అనే ముగ్గురు సంతానం.




**విద్యాభ్యాసం**

తన స్వగ్రామం కొడకండ్ల,ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం ప్రారంభించి, జెడ్పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు ఇక్కడే చదివారు. ఇంటర్మీడియట్ కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేసినారు, డిగ్రీ తొర్రూర్, బీఈడీ మరియు పీజీ తిరుమలగిరి సాహితి కళాశాల, ప్రగతి డిగ్రీ %ు% పీజీ కళాశాలలో పూర్తి చేసినాడు.

**సేవా ప్రస్థానం**

నేను ముందుగా మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వ్యవస్థాపకులు శ్రీ గంటా రవీందర్ స్ఫూర్తితో చిన్న చిన్న సేవా కార్యక్రమాలు చేస్తూ 2021 లో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ స్థాపించడం జరిగింది.అంతటితో ఆగకుండా కొడకండ్లలో ఉన్నటువంటి నిరుపేదలకు కూడా ఏదో ఒక విధంగా, ఊరు పెద్దల సహకారంతో ఎంతో మంది అభాగ్యులను అక్కున చేర్చుకుని వారికి అవసరమైనటువంటి కార్యక్రమాలను చేస్తూ రావడం జరిగింది. అనాథ, వృద్ధ ఆశ్రమాలను సందర్శిస్తూ వారు బాగోగులను చూసుకునే వాడు, మొదటగా కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి చింతకుంట్ల సోమక్క శిథిలావస్థలో ఉన్నటువంటి ఇంటిని తొలగించి నూతన రేకులు బిగించి ఆ పేద వృద్ధురాలని ఆ ఇంటిలో చేర్పించడం జరిగింది.అలాగే కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో ఒంటరి మహిళా మహమ్మద్ సలీమ సొంత ఇల్లు కూలిపోయి ఇక్కుబిక్కుమంటూ కూర్చున్న ఆమె పరిస్థితిని చూసిన తోటి స్నేహితుడు తెలుసుకొని ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ దృష్టికి తీసుకొని రాగ ఆ విషయాన్ని వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియజేయగానే ఎంతోమంది దాతలు ముందికి వచ్చి తోచిన ఆర్థిక సాయం, వస్తు సాయం చేయగా ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాలంటరీలు కేవలం 15 రోజుల్లోనే రెండవ నూతన గృహాన్ని నిర్మించి శ్రీ గంట. రవీందర్ చేతుల మీదిగ గృహ ప్రవేశం చేయించి ఆమెకు ఇవ్వడం జరిగింది. మూడవదిగా కొడకండ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని అందే బిక్షమయ్య అనే నిరుపేద కుటుంబానికి ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్, దాతల సహకారం తో మూడవ గృహాన్ని నిర్మించి ఇవ్వడం జరిగింది. ఇదే కొడకండ్ల లో పేద వితంతువు అందె రెబ్బమ్మ పరుశరాములు కుటుంబానికి నాల్గవ గృహాన్ని నిర్మించి తొర్రూర్ వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ చేతుల మీదిగా గృహప్రవేశం చేయించి అప్పగించారు.

**ఫ్రెండ్లీ కేర్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు**

కరోనా సమయంలో కొడకండ్ల మండలంలోని అన్ని గ్రామాలకు గ్రామానికి 20 మంది చొప్పున నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. పాలకుర్తి, తిరుమలగిరి పరిసర ప్రాంతాలలో 1000 మందికి పులిహోర పొట్లాలు మరియు మూడువేల మందికి మాస్కుల ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఏటూర్ నాగారం మండలంలోని పడిగాపురం, వీరాపురంలో బియ్యం దుప్పట్లు మరియు వస్త్రాలు పిల్లలకు తినుబండారాలు మంచి నీళ్ల బాటిల్లు ఇవ్వడం జరిగింది. కాన్వాయ్ గూడెం లో సెప్టెంబర్ 16వ తారీకు నాడు వివాహిత మరణించగా వారి దశదినకర్మల 23 వేల రూపాయలు 10 కేజీల నూనెతో పాటు నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది. కొడకండ్ల మండలంలోని ఏడు నుత్తుల గ్రామంలో నరసింహ చారి కులవృత్తి చేస్తుండగా కరెంటు షాక్ తో మంచానికి పరిమితమైన విషయం ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ వారికి తెలియగానే దాతల సహకారంతో అక్టోబర్ ఐదున వారి ఇద్దరి ఆడపిల్లల పేర్ల మీద శ్రీవిద్య 20000, శ్రీజ 20000 ఫిక్స్ డిపాజిట్ చేసి మందుల కొరకు 11000 బాధిత కుటుంబానికి అందించారు. దేవరుప్పల మండలం, కడవెండి లో కరెంట్ షాక్ కి గురై మరణించిన వివాహితకు 6000 రూపాయలు ఇవ్వడం జరిగింది.2012 లో కొడకండ్ల మండల కేంద్రం లో మై రెడీమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ని స్థాపించి అతి తక్కువ ఫీజులతో వేలాది మంది విద్యార్థులకు విద్య నందిస్తున్నారు.పేద తల్లీ దండ్రుల పిల్లలకు నవోదయ, గురుకుల కోచింగ్ ఇస్తూ ఇప్పటి వరకు దాదాపుగా 300 కంటే పైగా మంది పిల్లలను ప్రభుత్వ గురుకుల హాస్టల్స్ కి పంపించారు.









# సిపిఆర్‌తో ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్లు

- మానవత్వం చాటుకున్న కానిస్టేబుళ్లు కొయ్యడ సురేష్,సలుగు సాయికృష్ణ
- అభినందించిన ఎస్సై పిల్లల రాజు,మండల ప్రజలు





దంతాలపల్లి,అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డుపై పడిపోయిన వ్యక్తికి కానిస్టేబుళ్ళు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్న సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన తల్లాడ ఉమేష్ తన వ్యక్తిగత పనుల నిమిత్తం సూర్యాపేట జిల్లా జి కొత్తపల్లి గ్రామానికి వెళ తున్నాడు. ఈ క్రమంలో దాట్ల గ్రామ శివారులో అస్వస్థకు గురై బైకు అదుపుతప్పి కింద పడి తీవ్ర గాయాలపాలై స్పృహ కోల్పోయాడు. ఓ కేసు విషయంలో దాట్ల గ్రామానికి వెళుతున్న దంతాలపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కొయ్యడ సురేష్, సలుగు సాయికృష్ణ కానిస్టేబుళ్లు వెంటనే స్పందించి సిపిఆర్ చేయడంతో ఉమేష్ స్పృహలోకి వచ్చాడు. అతన్ని మెరుగైన చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుళ్ళు కొయ్యడ సురేష్, సలుగు సాయికృష్ణ లను ఎస్సై పిల్లల రాజుతో పాటు మండల ప్రజలు అభినందించారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వాలు మారుతున్న జీపీ కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదు
- సిఐటియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి




దేవరుప్పుల అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా 3వ మహాసభ ఆదివారం దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగికులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా గ్రామపంచాయితీ కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. సీఐటీయూ 40 ఏళ్లుగా కార్మికుల సమస్యల కోసం కొట్లాడుతుందన్నారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలు చేయాలన్నారు. కార్మికులకు మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి కేటగిరీల వారీగా పనులు చేపించాలన్నారు. కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడంతోపాటు కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాపర్తి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బస్వ రామచంద్రం కోశాధికారిగా బత్తిని వెంకన్న ఉపాధ్యక్షులు నారోజు రామచంద్రం పరం జ్యోతి సహాయ కార్యదర్శిగా సునేముంతల యాకన్న జిల్లా కమిటీ సభ్యులుగా సంగి కర్ణకార్ ఏ వెంకట్ రెడ్డి పి వెంకటేశ్వర్లు ఎన్ సతీష్ కుక్కల సోమన్న ఆంజనేయులు జోగు కళమ్మ యాదమ్మ సుశీల పద్మ 21 మందితో కమిటీ ఎన్నికైనది. ఈ మహాసభలో రాష్ట్ర మహిళ కన్వీనర్ పి యాదమ్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ ప్రజానాట్యమండలి నాయకులు ఈ వెంకటరెడ్డి వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.






## వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం



పాలకుర్తి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో ఆదివారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మెరుగు సుశీల చిత్రపటానికి ఘన నివాళులు



నర్సింహులపేట, అక్టోబర్ 19 సూర్య మేజర్ న్యూస్. మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన మెరుగు నాగేష్, మెరుగు రమేష్ తల్లి గారైన మెరుగు సుశీల దశదిన కార్యక్రమం ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్, పార్టీ నాయకుడు మెరుగు యాకన్నతో పాటు సత్యనారాయణ రెడ్డి, బంజర మాజీ సర్పంచ్,వెంకట్ రెడ్డి అశ్విత్ రెడ్డి, పంజాల ఏకాంతం గౌడ్, ఉప సర్పంచ్ రాంపెల్లి రమేష్ గౌడ్, మెరుగు సురేష్ గౌడ్, కాశయ్య గౌడ్ మెరుగు మెరుగు రాజు, భూపాల్ గౌడ్, మెరుగు సతీష్ గౌడ్, మార్క శంకర్ గౌడ్, పాల్గొని సుశీల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పేపర్ బాయ్ అజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- మానవత్వం చాటుకున్న పత్రిక ఏజెంట్లు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 19 : బయ్యారం మండలంలోని జగ్గు తండ గ్రామానికి చెందిన గోగుల అజయ్(15) ఈ నెల 8న డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. పేపర్ బాయ్ గా పని చేస్తూ అజయ్ మృతి చెందాడని తెలుసుకున్న జిల్లాలోని వివిధ పత్రికల ఏజెంట్లు, బయ్యారం పత్రిక పాఠకులు కలిసి అజయ్ కుటుంబానికి తోచినంత సహాయం చేశారు.బయ్యారం ఏజెంట్ ద్వారా,పేపర్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ అధ్యక్షులు బిడుదుల గోపాల్ మృతుడి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందించారు. అజయ్ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆ కుటుంబానికి ఏజెంట్ల తరఫున అన్ని విధాల సహాయ సహకారాల్లో అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోపాల్, కొమ్ము శ్రీనివాస్,నూకల శ్రీనివాస్, సారంగపాణి,భానోత్ అశోక్ పాల్గొన్నారు.

# అధ్వానంగా హౌజుబుజుర్గ్ గ్రామ రోడ్డు

- అసంపూర్తిగా ఉన్న మా రోడ్డును పూర్తి చేయండి
- గత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి
- స్థానిక ఎమ్మెల్యేను కోరిన గ్రామ యువకులు





ఆత్మకూరు అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం హౌస్ బుజుర్గ గ్రామంలో గత ప్రభుత్వం లో మొదలు పెట్టిన రోడ్డుపనులు కాంట్రాక్టర్ రోడ్డును సగంలో వదిలేసి, వచ్చిన నిధులు తీసుకొని రోడ్డు పనిని అసంపూర్తిగా వదిలేశారు. రోడ్డు ఇలా ఉండడం వల్ల తరచూ వాహనాలు ప్రమాదానికి గురి అవుతున్నాయి.పరకాల ఎమ్మెల్యే ని రోడ్డు వెయ్యాలని గ్రామ నాయకులు ఎన్నో సార్లు విన్నవించుకున్న కూడా ఫలితం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు కాంట్రాక్టర్ తీసుకొని సగం రోడ్డు అధ్వాన్నంగా వేసి రోడ్డును అసంపూర్తిగా వదిలేశారని గ్రామప్రజలు తెలియజేస్తున్నారు. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు మామూళ్ల మత్తులో తేలి ఆడుతున్నారు.గ్రామ యువకులు సంబంధిత అధికారులను నిలదీస్తూ, వెంటనే స్పందించి రోడ్డును పూర్తి చేయాలనిలేనిచో గ్రామస్తులందరం కలిసి ధర్నాలు చేసి అధికారులు దిగివచ్చే విధంగా ధర్నాలు చేపడతామని గ్రామ యువకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు షేక్ సలీం పాష ,షేక్ అజ్మత్, షేక్ బాషా, సయ్యద్ సర్దార్, సయ్యద్ మదార్,సయ్యద్ కౌసర్,నీలా విశ్వం(రాకేష్),ముత్యాల కార్తీక్,ముత్యాల అరవింద్ ,కుక్కల పైడి, నేరెళ్ళ బన్నీ, మీనుగు పవన్ ,మీనుగు అఖిల్,మాస్కుల అంజి, సయ్యద్ షేర్ అలి, సయ్యద్ అజాత్ .మొదలైన వారు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం

**- తిరుమల ప్రభాకర్ రెడ్డి**



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 19 :** బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగిందని,జీవోను హైకోర్టు తాత్కాలికంగా స్టే ఇచ్చిందని అన్నారు. బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేశారని,కోర్టు జీవో పై స్టే విధించడం బాధకరమన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయంకోసం పోరాడి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అందించేవరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. దొంగే దొంగా దొంగా అన్న చందంగా బిజెపివైఖరి ఉందని విమర్శించారు. బిసి సంఘాల బంద్ లో బిజెపి పార్టీ పాల్గొనడం సిగ్గు చేటని,ముమ్మాటికీ బిసి రిజర్వేషన్లు ఆపేది బిజెపియేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వంపై అఖిలపక్ష పార్టీలను కలుపుకుని పోరాటం చేయాలని అన్నారు.బిసి సంఘాలు కూడా బిజెపి ప్రభుత్వంపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

# క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయి





## - కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి

ఆత్మకూరు అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలం అక్కెంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఏసీఎల్ సీజన్ 5 వ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం రోజున వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ప్రారంబించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు అడనున్నాయి. ఈ సందర్భంగా యువకులతో కుడా ఛైర్మన్ వెంకటరామిరెడ్డి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని గ్రామీణ యువకులు అందరూ క్రీడల్లో పాల్గొని విజయ వంతం చేయాలని తెలిపారు క్రీడల్లో గెలుపోట ములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సా హపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు క్రికెట్ టోర్నీ నిర్వాహకులు గ్రామ ప్రజలు తదితరులు అందరు పాల్గొన్నారు.







# కోకో ఎంపిక పోటీలను ప్రారంభించిన జంగా రాఘవరెడ్డి



కాజీపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) ఉమ్మడి వరంగల్ జిల్లా కోకో సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పురుషులు మరియు మహిళలకు కోకో క్రీడలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జంగా రాఘవరెడ్డి పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని కోకో క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి వరంగల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేకసార్లు ప్రథమ స్థానంలో నిరస్తూ వస్తుంది అదే సాంప్రదాయాన్ని రాబోయే రోజుల్లో కూడా కొనసాగించాలని క్రీడాకారులకు కావలసిన వసతి సదుపాయాలను అన్నింటికీ నేను సహకరిస్తాను మీరు కేవలం ఆట పైన దృష్టి పెట్టి జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో జాతీయస్థాయిలో రాణించి గతంలో సాధించిన మాదిరి లాగానే ప్రథమ స్థానంలో నిలిచి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని జంగా రాఘవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మడి వరంగల్ జిల్లా కోకో సంఘం ప్రధాన తోట శ్యాంప్రసాద్, రామన్ స్కూల్ కరస్పాండెంట్ రాకేష్ కుమార్, భూపాలపల్లి జిల్లా డివైస్ ఓ రఘు, సదానందం, గట్టి గొప్పుల సురేష్, మానుపాటి రమణ, రాజారపు రమేష్, నారాయణ, గోనెల సదానందం, సుంచు రామ్మూర్తి, కోటా రాంబాబు, ఆవారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



లింగాలఘణపురం అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండలం కేంద్రంలో సిరిపురం గ్రామం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బంద్రు కుమార్ తల్లి నరసమ్మ స్వర్గీయులు అయినా విషయం తెలుసుకున్న వెంటనే బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ చౌదర్పల్లి శేఖర్ గ్రామ శాఖ అధ్యక్షులు బసవగాని బాల మల్లేష్ పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బర్ల యాదగిరి,బసవగాని విట్టల్జ్ బర్ల సిద్ధులు,బర్ల శ్రీనివాస్, బండ రామచంద్రం, కళ్లెం వెంకటేష్, బండ చంద్రమౌళి, బర్ల సిద్దులు, కంతిమహేందర్, మూటకూర్ మల్లేష్, చితకూర్ ఉపేందర్,తదితరులు ఉన్నారు.

## రామలింగేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం





కాజీపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ లో మెట్టుగుట్ట పైన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి ప్రాతంకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించబడింది. అనంతరం యాగశాలలో గణపతి హెూమం, రుద్ర హెూమం నిర్వహించారు. మాస శివరాత్రి రుద్రాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వరుడు ని దర్శించుకుని అభిషేకించి హెూమం లో పాల్గొనడం జరిగింది. ఈ పూజా కార్యక్రమాలు శివాలయం కార్యనిర్వహణ అధికారి ఆర్ సునీత మరియు రామాలయం కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా, అర్చకులు రాగిచేయడం అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, వేదమంత్రాలతో నిర్వహించబడిన పూజారి కార్యక్రమాలకు ములుగు జిల్లా కలెక్టర్ దంపతులు మరియు స్థానిక భక్తులు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా అక్టోబర్ 22వ తేదీ నుండి కార్తీక మాసం ప్రారంభం కానున్నది గనుక కార్తీకమాసం నెల రోజులు తమ గోత్రనామాలతో నిత్య పూజ చేయించదలచిన భక్తులు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి కార్తీక మాస నిత్య పూజలో పాల్గొనవలసిందిగా పండితులు అన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**– దళారులను నమ్మి మోసపోవద్దు**

**– రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**– పిఎసిఎస్ చైర్మన్ కే సి రెడ్డి ఉపేందర్ రెడ్డి**



తరిగొప్పుల అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దండి పిఎసిఎస్ చైర్మన్ కేసి రెడ్డి ఉపేందర్ అన్నారు ఆదివారం రోజున తరిగొప్పుల మండల కేంద్రంలో పాటు బోత్తలపర్రే అంకుశపూర్ సోలిపూర్ గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ దళారుల వద్ద వడ్లు అమ్ముకోవడం వల్ల చాలా వరకు నష్టపోతున్నారని ఇట్టి విశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని వారు తెలిపారు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వారు తెలిపారు కార్యక్రమంలో తరిగొప్పుల మండలంలోని రైతులు అధికార పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



శాయంపేట, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని మారేపల్లి బాబు( కానిస్టేబుల్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తనతో పాటు 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన తోటి స్నేహితులు 13,500 రూపాయలను జమ చేసి బాబు కుటుంబానికి ఆదివారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతో పాటుగా చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. బాబు కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏమి శెట్టి సురేందర్, సామల రామకృష్ణ, కందగట్ల సంతోష్, ప్రదీప్, మార్త సుమన్, నల్లెల్ల ఈ దేందర్, పోలబోయిన రాజేందర్, బాసని భాస్కర్, మార్త శ్రీను, మాదారపు సూర్య ప్రకాష్, కందగట్ల మహేష్, మాలిక బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా చిర్ర యాకాంతం గౌడ్

**– ప్రధాన కార్యదర్శిగా వక్కంతుల అప్పారావు**

**– కోశాధికారిగా కేతిరెడ్డి నరేష్ రెడ్డి**








కేసముద్రం,అక్టోబర్ 19: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కేసముద్రం మండలానికి చెందిన శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఎన్నికైనట్లు ట్రస్మా రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు ప్రభాకర్ రెడ్డి తెలిపారు.కేసముద్రం మండలం తిమ్మంపేట లోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ ఆవరణలో ఆదివారం ట్రస్మా మహబూబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ట్రస్మ 2025-27 సంవత్స రాలకు గాను జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా డోర్నకల్ బ్రిలియంట్ హైస్కూల్ కు చెందిన వక్కంతుల అప్పారావును,జిల్లా కోశాధికారిగా తొర్రూర్ కేంద్రంలోని అబ్యాస్ స్కూల్ కు చెందిన కేతిరెడ్డి నరేష్ రెడ్డిని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి కరస్పాండెంట్ మిత్రునికి, పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాబోవు రెండు సంవత్సరాలలో ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి సభ్యుల సహకారంతో కృషి చేస్తానన్నారు.ఈ కార్య క్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డిలు,ట్రస్మ బాధ్యులు వెంకటరెడ్డి, రమేష్ రావు, భూపాల్ రావు, శంభా రెడ్డి, దేవేందర్ రెడ్డి, జి ఎన్ రెడ్డి, జయప్రకాష్, పరమాత్మ చారి, ప్రభాకర్ రావు, మల్లారెడ్డి, యాకయ్య, డాంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షునికి పరామర్శ



కేసముద్రం,అక్టోబర్ 19: భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా అధ్యక్షులు,కేసముద్రం స్టేషన్ కు చెందిన వల్లభు వెంకటేశ్వర్లు మాతృ మూర్తి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, గుగులోత్ శంకర్ నాయక్, గాదె రాంబాబు, మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ లు వల్లభ వెంకటేశ్వర్లు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో వారి వెంట భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ అన్నారు.

## విజయవంతంగా ముగిసిన సంఘటన్

# సృజన్ అభియాన్ కార్యక్రమం



నర్సంపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా డిసిసి ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ శ్రీ నవజోత్ పట్నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతు ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను మీరు సూచించండి డిసిసి అధ్యక్షుల ఎంపిక విధానంలో మీ పాత్ర కీలకంగా ఉంటుందని నర్సంపేట నియోజకవర్గం లోని ఆరు మండలాలు పట్టణ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. అదేవిధంగా మన ప్రభుత్వ%శీ% ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతుందని ఆర్థిక సమస్య భారంగారు ఉన్నా గాని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ లను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నాపడికీ ప్రచారం లో వెనుకబడి వున్నాం అని అన్నారు ఈకనైనా పార్టీ నాయకులు. కార్యకర్తలు ప్రజలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ శ్రీ నవజోత్ పట్నాయక్ మాట్లాడుతూ ఈ సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం వెళు_న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ





కమలాపూర్ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : వచ్చే చలికాలం దృష్టిలో పెట్టుకుని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కి కార్యక్రమానికి కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ శ్రీకారం చుట్టారు. ఐదు వేల రూపాయల విలువ గల దుప్పట్ల ను మండల కేంద్రంలోని కాసింపల్లి,బస్టాండ్ లో నివసిస్తున్న వృద్ధుడికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అనాథ వృద్ధులకు చలి నుండి రక్షణ కల్పించడం కోసం తన వంతు సామాజిక బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మనం మన ఇంటి ఖర్చులు కాకుండా బయట చేసే వృధా ఖర్చులతో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయొచ్చు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్ల సునీల్ కుమార్, పుల్ల సుభాష్, శనిగరపు రోహిత్, శనిగరపు ప్రశాంత్, శనిగరపు కళ్యాణ్, పుల్ల యశ్వంత్, కొయ్యడ మని, పులి వెంకటరమణ, ఏకు మున్నా,మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## వీ.ఎన్.ఆర్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన డాక్టర్ మోహన్ రావు**

**-జిమ్ చేయడం వల్ల అనేక రోగాలను జయించవచ్చు: డాక్టర్ వి.ఎం.జయుడు**








నర్సంపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని విఎన్ఆర్ సంస్థల అధిపతి డాక్టర్ జయుడు అధ్యక్షతన నిర్వహించిన విఎన్ఆర్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభోత్సవానికి డాక్టర్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జిమ్ సెంటర్ ని ప్రారంభించారు. అనంతరం విఎన్ఆర్ సంస్థల అధినేత డాక్టర్ మృత్యుంజయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యాన్ని అందరూ కాపాడుకోవాలని ఈ రోజులలో 25-30 సంవత్సరాల యుక్త వయసులో గుండె జబ్బులు , క్యాన్సర్, లివర్ సంబంధించిన సమస్యలతో మృతి చెందుతున్నారని జిమ్ సెంటర్ ద్వారా ఎవరి ఆరోగ్యాలు అయినా కాపాడుకోవచ్చని కుటుంబ సభ్యులతో హాయిగా గడపవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ ఎడ్లరమేష్, నాగిశెట్టి ప్రసాద్, కొంకిసా జ్ఞాన సాగర్, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట అధ్యక్షునిగా తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్



చెన్నారావుపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట గ్రామ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షునిగా కుండె కుమారస్వామి కురుమ లను వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సమక్షంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య నియమించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో 60శాతం ఉన్న మనం 42శాతం రిజర్వేషన్లకు కూడా అగ్రకులాలకు చెందిన వారు హైకోర్టు లో పిటిషన్ వేసి అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీ కులాలకు చెందిన వారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల విషయాన్ని గ్రహించక పోతే విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయంగా ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ లు స్పందించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించే పోరాటంలో గ్రామాల వారీగా బీసీ లు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవిముదిరాజ్, జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్



చెన్నారావుపేట అక్టోబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆదివారం అమీనాబాద్ తండాలో మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ తల్లి సుక్కమ్మ మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళు లర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్స్ మురహరి శంకర్,దయ్యాల లింగమూర్తి,మొగులోజు దామోదర్, జాటోతు రఘు, దారావత్ బీమా, గ్రామ కాంగ్రెస్ నాయకులు మారాతి శ్రీను, దారావత్ రాములు,మిల్కూరి రవీందర్ రెడ్డి, ఊరుగొండ కుమార్ స్వామి, గోనెకుమారస్వామి, సింగరబోయిన రాజు, అయిత తిరుపతి,బోడ స్వామి, గోనె రాజన్న, దారావత్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు

- కవులు, రచయితలు, కళాకారులతో ఆత్మీయ సమ్మేళనం
- మారుతున్న కాలానికనుగుణంగా వృత్తిలో మార్పులు తేవాలి
- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ
- రాజకీయ,ఆర్థిక, సామాజిక రంగాలలో రాణించాలి
- రాష్ట్ర కేజీకేఎస్ వార్షికోత్సవ సభలో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు



కేసముద్రం,అక్టోబర్ 19: కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు 50 మంది పాల్గొని కళాకారులు పాల్గొని కల్లుగీత వృత్తి లో పడుతున్న ఇబ్బందులు, తాటి ,ఈత చెట్ల ఔన్నత్యాన్ని తెలియజేస్తూ పాటలు, కవితలు వినిపించారు. మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అనేక మార్పులు జరుగుతు న్నాయని కల్లుగీత వృత్తిలో కూడా ఆధునీకరణ తీసుకురావాలని అందుకు ప్రభుత్వాలు పూనుకో వాలన్నారు. రాష్ట్రంలో కోటి తాటి ఈత చెట్ల సంపద ఉన్నదని ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నా యన్నారు. ప్రకృతి పానీయం కల్లు, నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదని, తాటి ఈత చెట్ల ద్వారా అనేక ఉత్పత్తులు తయారు చేయవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు అనేక హక్కులు సంఘం ద్వారా సాధించుకు న్నామన్నారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టు లాంటి కొన్ని సమస్యలు సాధించుకు న్నామన్నారు. తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పదని అన్నారు. కల్లుగీత కార్మికుల కష్టాలను పరిష్కార మార్గాలను పాటలు, కవిత్వం, రచనల ద్వారా సమాజానికి తెలియజేయాలని కళాకారులకు విజ్ఞప్తి చేశారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ గారికి, వృత్తిలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తున్న కేఏఎన్ఏ సంస్థకు అభినందనలు తెలియజేసి వారి ప్రతినిధి నాతి గణేష్ గౌడ్ ను ప్రముఖ పాటల రచయిత సింగర్ మానుకోట ప్రసాద్ గౌడ్ ను గోపా మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్,వివిధ కుల సంఘాల రాష్ట నాయకులు, కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.



# ఘనంగా గ్యార్ మీ పండుగ

ఆత్మకూరు అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం ఆత్మకూర్ గ్రామంలోని జామ మసీదు ప్రాంగణంలో పవిత్రంగా, భక్తిశ్రద్ధలతో గ్యార్ మీ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే ఈ పండుగకు గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మత సౌహార్దాన్ని, ప్రేమను ప్రతిబింబించే ఈ ఉత్సవంలో పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.జామ మసీద్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. దీపాల కాంతులతో మసీదు పరిసరాలు ప్రకాశించాయి.గ్యార్ మీ పండుగకు ప్రత్యేక ప్రార్థనలు, మౌలానా సాబ్ ప్రసంగం, మదర్స్ పాటలు నిర్వహించారు.మత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఉత్సవానికి గ్రామ ప్రముఖులు హాజరై మసీదు కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎండి బహదురు పాల్గొనడం విశేషం. అలాగే, ఇతర గ్రామ ప్రముఖులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఎండి యూసఫ్, ఎండి అక్బర్, ఎండి ఖలీద్, ఎండి పాష, ఎండి చాంద్, ఎండి మూసాద్ తదితరులు ఈ పండుగలో పాల్గొన్నారు. మసీదు కమిటీ సభ్యులు పండుగ విజయవంతంగా నిర్వహించేందుకు అహర్నిశలు కృషి చేశారు.ఈ పండుగ సందర్భంగా అందరూ అల్లాహ్ దయతో శాంతి, ఐక్యత, అభివృద్ధి కలగాలని ప్రార్థనలు చేశారు. గ్రామంలో మతపరమైన ఐక్యతకు, బంధుత్వానికి ఈ పండుగ పెద్ద ఉదాహరణగా నిలిచింది.




# జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్య



కేసముద్రం,అక్టోబర్ 19: కేసముద్రం మండలం, పెనుగొండ గ్రామానికి చెందిన లాక లక్ష్మయ్య (50) అనే వ్యక్తి మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఆదివారం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు లక్ష్మయ్య మద్యానికి బానిసై, ఏ పనికి వెళ్లకుండా ఇంటివద్దే ఉంటున్నాడు. ఇదే క్రమంలో తన ఆరోగ్యం మంచిగా లేక హాస్పటల్ చుట్టూ తిరుగుతున్నాడు. మృతుడు లక్ష్మయ్య మద్యం త్రాగడం మానకపోవడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు అతనికి విలువ ఇవ్వకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 17న తన వ్యవసాయ భూమి వద్ద గడ్డి మందు తాగి పడిపోగా చికిత్స నిమిత్తం అతనిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుండి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.మృతుని భార్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

# నీటి గుంతలో పడి బాలుడి మృతి



ఇనుగుర్తి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ఉడుత సాత్విక్ (7) ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చిన్ననాగారంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ జి.కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం ఉడుత సురేష్ మరియు హేమలత దంపతులకు చెందిన కుమారుడు ఉడుత సాత్విక్ అనే బాలుడు ఆదివారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో తన బాబాయి పిల్లలైన హార్దిక్ మరియు హర్ష లతో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు తన ఇంటికి సమీప దూరంలో ఉన్న నీటి గుంతలో పడడంతో ఊపిరాడక మరణించినట్లు తెలిపారు. బాలుడి తండ్రి ఉడుత సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# దశదినకర్మకి హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే



నెక్కొండ అక్టోబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ సుశీలమ్మ మృతిచెందగా ఆదివారం నెక్కొండలో దశదిన కార్యక్రమా నికి ఎమ్మెల్యే గొంతు మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్,నాయకులు డాక్టర్ పులి అనిల్,కిషన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్ ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ ,తోకల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మాదటి శ్రీనివాస్ లావుడ్య తిరుమలేష్,అనుముల శ్రీధర్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష – రాముగుంటుపల్లి ప్రభాకర్ రావు మెట్టు నర్సింహా రెడ్డి వజ్రాల శేఖర్ రెడ్డి మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి బంజర్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు వనం యాకాంతమ్ ఇదునూరి ప్రభాకర్ ఎడ్ల సురేందర్ మాచర్ల శేషగిరి ఇండ్ల రవీందర్ రాజమౌళి కార్యకర్తలు పాల్గొన్నారు.